₹30

మే - 2022

# దక్కన్ ల్యాండ్

సామాజిక రాజకీయ మాసపత్రిక

DECCAN LAND, HYDERABAD

117



- ప్లాస్టిక్ విముక్త సముద్రాలు
- చొప్పకట్లపాలెం శాసనం
- చరిత్రకెక్కని బహుజన స్ఫూర్తి మూర్తులు
- తెలంగాణలో వారసత్వ సంపద

# దక్కన్ ల్యాండ్

సామాజిక, రాజకీయ మాసపత్రిక

సంపుటి: 10 సంచిక: 9 పేజీలు: 60

మే - 2022

సంపాదకులు
**మణికొండ వేదకుమార్**
9848044713
editordeccan@gmail.com

సహాయ సంపాదకులు
**కట్టా ప్రభాకర్**

సర్క్యులేషన్
**హెచ్. మోహన్‌లాల్**

వాణిజ్య ప్రకటనలు
**సయ్యద్ ఖైసర్ భాష**
9030626288

ఫోటోగ్రాఫర్
**టి.స్వామి**
8374995555

కవర్‌పేజీ
**జైపూర్ సిటీ**

layout & composing @
CHARITHA IMPRESSIONS

printed @ DECCAN PRESS
ఆజామాబాద్, హైదరాబాద్-500 020.



కార్యాలయ చిరునామా

DECCAN LAND
"CHANDRAM" 3-6-712/2, St.No. 12,
Himayatnagar, Hyderabad - 500 029
TELANGANA
Mobile: 9030626288
Fax: 040-27635644
E-mail: desk.deccan@gmail.com
website : www.deccanland.com



**కృతజ్ఞతలు**
దక్కన్ ల్యాండ్ మాసపత్రికకు సలహాలు, సూచనలు అందించిన వివిధ రంగాల నిపుణులకు మా కృతజ్ఞతలు.




# లోపలి పేజీల్లో...



ప్లాస్టిక్ విముక్త సముద్రాలు



నిర్మల్ బొమ్మల తయారీ


శైవ పరంధాములు ______ కందాళై రాఘవాచార్య ______ 6
21 సూత్రాల అజెండాతో వయా ఉస్మానియా ______ (ఎడిటోరియల్)ఎం. వేదకుమార్ ______ 7
అరణ్య మురళ్ళ 'బార్సా' ______ పరవస్తు లోకేశ్వర్ ______ 9
జానపద గేయాల్లో సామాజిక జీవనం ______ భైరి నాగయ్య ______ 12
తెలంగాణలో పుష్కలంగా వారసత్వ సంపద ______ దక్కన్ న్యూస్ ______ 15
పిల్లలమర్రి దేవాలయం వర్ణచిత్రాల్ని కాపాడుకోలేమా? ______ ఈమని శివనాగిరెడ్డి ______ 17
ప్లాస్టిక్ విముక్త సముద్రాలు - మానవాళి మనుగడ ______ డా. ఆర్. సీతారామారావు ______ 19
దక్కన్ తాజ్ మహల్ ______ దక్కన్ న్యూస్ ______ 22
పింక్ సిటీ జైపూర్ (రాజస్థాన్) ______ సువేగా ______ 23
ఉస్మానియ విశ్వవిద్యాలయం వ్యవస్థాపక దినోత్సవం ______ కట్టా ప్రభాకర్ ______ 31
సంప్రదాయ కళా రూపం - నిర్మల్ బొమ్మల తయారీ ______ సువేగా ______ 35
వృక్షాల గుప్తత హక్కు - ఆటో శంకర్ ఆత్మ కథ ______ ముంగారి రాజేందర్ (జింబో) ______ 38
నాగులంచలో 1687 నాటి తొలి స్వాతంత్ర్య పోరాటం ______ కట్టా శ్రీనివాసరావు ______ 40
చరిత్రకెక్కని బహుజన స్ఫూర్తి మూర్తులు ______ సంగిశెట్టి శ్రీనివాస్ ______ 42
బొమ్మకల్లపాలెం శాసనం ______ శ్రీరామోజు హరగోపాల్ ______ 45
క్షమయా ధరిత్రీ దాతృత్వమే నీ ఘనకీర్తి!! ______ డా॥ లచ్చయ్య గాండ్ల ______ 49
ప్రమాదంలో జీవ సంపద ______ ఎసికె. శ్రీహరి ______ 54
ఎండ ఏ సమయంలో వేసినా లాభాలే ______ ఆరోగ్య స్వామి ______ 56
పుస్తక సమీక్ష ______ బాలచెలిమి ______ 58


'దక్కన్ ల్యాండ్'లో అచ్చవుతున్న రచనల్లో వ్యక్తమవుతున్న అభిప్రాయాలన్నింటితో సంపాదకులకు ఏకీభావం ఉండాల్సిన అవసరం లేదు. 'దక్కన్ ల్యాండ్'ను పర్యావరణ, వారసత్వ సంపద, జీవవైవిధ్య అభిప్రాయ వేదికగా, రాజకీయార్థిక, సామాజిక విశ్లేషణావేదికగా తీర్చిదిద్దాలన్నదే మా సంకల్పం. అందుకు అనుగుణంగానే అన్ని రకాల అభిప్రాయాలకు, భిన్నాభిప్రాయాలకూ స్థానం కల్పించాలన్నది మా ఉద్దేశం. వివిధ రంగాల్లో నిపుణుల రచనలను అందించడం ద్వారా ఆయా అంశాలపై, పరిష్కార మార్గాలపై పాఠకుల్లో అవగాహన పెంపొందించడమే 'దక్కన్ ల్యాండ్' లక్ష్యం.

# ప్లాస్టిక్ విముక్త సముద్రాలు - మానవాళి మనుగడ



సముద్రాలలో చేపల కన్నా ప్లాస్టిక్ అధికంగా పెరుగుతూ ఉన్నదని ఆందోళన చెందుతూ ఉంటారు పర్యావరణ వాదులు, శాస్త్రవేత్తలు. ఎక్కడో మనకు దూరంగా ఉన్న సముద్రంలోన నేనొక్కడినే ప్లాస్టిక్‌ను విడుదల చేస్తున్నానా? ఏమిటనే ప్రశ్నతో మనమేమీ ప్లాస్టిక్‌కు 'నో' చెప్పం. కనీసం వాడకమైనా తగ్గించాలని అనుకోం. ప్లాస్టిక్ వాడకం నెలకింత చొప్పున తగ్గించాలని భావించం. అయితే బారీ కామనర్ అనే సామ్యవాద పర్యావరణ వేత్త 'ది క్లోజింగ్ సర్కిల్' అనే ఓ గ్రంథం రాశాడు. దాన్లో ఆయన పర్యావరణ సంక్షోభాలకు కారణం రెండవ ప్రపంచ యుద్ధకాలం నుండి ప్రొడక్టివ్ టెక్నాలజీలో వస్తున్న మార్పులేనని తేల్చాడు.

ప్రకృతిలో కనిపించని పదార్థాలతో ఉత్పత్తి పెరగటం వైపు వేలు చూపించాడు. సింథటిక్ మెటీరియల్స్ అంత త్వరగా భూమిలో కలిసిపోవు. ఇక అవి భూమాత ముఖం మీద మచ్చలను, గడ్డలను, ముడతలను శాశ్వతంగా పెంచుతాయి. సహజ క్రమంలో ప్రకృతిలో లభ్యమయ్యే వాటితో ఉత్పత్తి జరిగితే అంత ప్రమాదకరంగా పరిణమించవు.

ఇకోస్ఫియర్‌లో ప్రతి కార్యమూ ఒక కారణంగా కూడా రూపొందుతుంది. జంతు విసర్జకాలు నేలలోని బాక్టీరియాకి ఆహారంగా మారుతుంది. బాక్టీరియా విసర్జించే వాటితో మొక్కలు పోషకాలను తీసుకుంటాయి. జంతువులు మొక్కలను తింటాయి.

ఆధునిక పారిశ్రామిక వ్యవస్థలు భుజరేఖాక్రమ లక్షణాన్ని కలిగి ఉంటాయి. అవి వర్తులాలు కావు. యంత్రాలు లేదా 'ఎ' అనే యంత్రం 'బి' అనే ఉత్పత్తిని ఎల్లప్పుడూ ఇస్తుంది. 'బి' ఉత్పత్తిని ఒకసారి వాడితే ఇక అది పనికి రానిదైపోతుంది. దానిని ఉత్పత్తి చేసిన యంత్రానికి గాని, ఉత్పత్తి అయిన వస్తువుకు గాని, దానిని వినియోగించిన వారికి గానీ ఇక ఒక అర్థాన్నంటూ అదివ్వదు. అదిక వ్యర్థమే.

అంటే జీవితానికి ఉండే వర్తులు లక్షణాన్ని మానవాళి కోల్పోయింది. అసంఖ్యాక ఈ వలయాలను మనిషి రూపొందించిన బురరేఖీయ సంఘటనలు పూర్తిగా చేశాయి. మనిషి వేసిన ఈ బ్రేకులు ఇకోస్ఫియర్లో కల్లోలాలనే సృష్టించాయి. ప్రకృతి కలనే తను చిన్నాభిన్నం చేసేసిన శక్తి మనుషులకు ఉంది. భూమండలం మీద వేలాది సంవత్సరాలుగా సుస్థిరంగా ఉన్న జీవితం దుర్భరంగా మారింది. వీటిని మనం అర్థం చేసుకోవలసి ఉంది.

తన పుస్తకంలో డిస్పోజబుల్ ధోరణులను గురించి 1970-71 ప్రాంతాలలోనే ప్రస్తావించాడు. వివరించాడు. అయితే కామనర్ కూడా ఈ వాడి పారేసే ధోరణి ఎంత చెడును కలిగించగలదో ఊహించలేక